క్లుప్తంగా

మజ్జిగ పంపిణీ



బాటసారులకు మజ్జిగ అందజేస్తున్న పృథ్వీరాజ్

మండపేట: గుమ్మిలేరు రోడ్డులోని సూర్యా గ్రాండ్స్ వద్ద యువ నాయకుడు చోడే శ్రీ కృష్ణ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో మంగళవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ యువ నేత తోట పృథ్వీరాజ్ ప్రయాణికులకు అందించారు. చోడే సత్యకృష్ణ సమకూర్చిన 100 లీటర్ల పెరుగును మజ్జిగ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కత్తులు హర్ష, కత్తుల నారాయణమూర్తి, దుగ్గిరాల రాంబాబు, అల్లం దుర్గా ప్రసాద్, ఇసుకపల్లి జాన్సన్, కామిశెట్టి ఫణి, తామడ సాయి, గుత్తుల ప్రసాద్, దుగ్గిరాల అనిల్, ముత్యాల రాము, మెర్ల వంశీ కృష్ణ, ఆలమూరు సాయి ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం



గొల్లపాలెంలో ప్రచారం చేస్తున్న నాయకులు

కాజులూరు: మండల గ్రామాలలో వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో భాగంగా నవరత్నాలు ఫ్లెస్ కర పత్రాలు పంచుతూ రాష్ట్రానికి జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావడం ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ప్రజలందరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్ను గెలిపించుకోవాలన్నారు. గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్నమానిక, మాజీ సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, ఎంపీటీసీ జొన్నకూటి పద్మజా, పిఏసిఎస్ చైర్మన్ సత్తి శ్రీరామారెడ్డి, పార్టీ నాయకులు రేఖపల్లి సత్తిబాబు, నవీన్, వెంకన్న, టేకు దుర్గారావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

దళిత నేతల ఎన్నికల ప్రచారం



రాయవరంలో మాట్లాడుతున్న సురేష్‌కుమార్

రాయవరం: మండపేట అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు మద్దతుగా మండలంలోని దళిత నేతలు మంగళవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. మండలంలోని లొల్ల, సోమేశ్వరం, మాచవరం గ్రామాల్లోని దళితవాడల్లో తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో దళిత నేతలు తోట త్రిమూర్తులుకు మద్దతుగా ఆయా గ్రామాల్లో పర్యటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో దళితులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, దళితుల అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. అనంతరం రాయవరంలో మండల వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తమలంపూడి గంగాధర రెడ్డి, పార్టీ నాయకులు మంతెన అచ్యుతరామరాజు తదితరుల సమక్షంలో సురేష్‌కుమార్ విలేకరులతో మాట్లాడారు. ప్రచారంలో రాయవరం సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, వెంటూరు ఉప సర్పంచ్ నున్న ప్రదీప్‌కుమార్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు పోలిమాటి సుధాకర్, దళిత నేతలు చుక్కా శేషు, సాదే రామ్మూర్తి, నీతిపూడి మధుబాబు, తవిటికి రత్నకుమార్, దార్ల సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ

రాయవరం: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో 2024–25 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు కాకినాడ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, కాకినాడ, కోనసీమ జిల్లాల కన్వీనర్ ఎం.వేణుగోపాలవర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆన్‌లైన్‌లోని ఐటీఐ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో జూన్ 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న అభ్యర్థులందరూ దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఐటీఐలో ఏర్పాటు చేసిన వెరిఫికేషన్ కేంద్రంలో ఒరిజనల్ సర్టిఫికేట్లను, ఆన్‌లైన్ నమోదు పత్రాలను జూన్ 10వ తేదీ లోపు వెరిఫికేషన్ చేయించుకోవాలని తెలిపారు. అనంతరం అప్రూవల్ పొందని వారు కౌన్సిలింగ్ అర్హత సాధిస్తారన్నారు. మరిన్ని విషయాలకు 08842348182, 94946 88516 నంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.

మద్యం పట్టివేత

ఆలమూరు: 216(ఏ) నంబర్ జాతీయ రహదారిలోని మండలంలోని జొన్నాడ వద్ద అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని తనిఖీ అధికారుల బృందం సీజ్ చేసింది. స్థానిక ఎస్సై ఎల్.శ్రీను నాయక్ కథనం ప్రకారం స్టాటిక్ రాజానగరం నుంచి అమలాపురం వైపుగా వెళుతున్న కారులో 180 ఎంఎల్ సామర్థ్యంతో ఉన్న 104 మద్యం బాటిళ్లను తరలిస్తున్నట్లు అధికారి కె.నాగేశ్వరరావు గుర్తించారు. వీటి విలువ రూ.15600 ఉంటుందని అంచనా వేశారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నిబంధనలు అతిక్రమించి మద్యం కాని, నగదు కాని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తనిఖీ అధికారుల బృందం హెచ్చరించింది.



సోమేశ్వరం-రాజానగరం రహదారిలో ధాన్యపు రాశులను బరకాలతో కాపాడుకున్న రైతులు



చెట్టు నేలకొరగడంతో చెట్టు కింద పెట్టిన కారు పైకి లేచిన దృశ్యం



కాలేరులో కొమ్మలు తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

మండు వేసవిలో మేఘరాగం

- ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం
- ఉపశమనం పొందిన జనం
- ఇబ్బంది పడిన రైతులు



రాయవరంలో ఆకాశంలో అలముకున్న దట్టమైన మేఘాలు, ఈదురుగాలులు

రాయవరం: వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో మండు వేసవిలో భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి మండే ఎండ, ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు కురిసిన భారీ వర్షం కాసింత ఊరటనిచ్చింది. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఒక్కసారిగా ఈదురుగాలులు, ఆ వెంటనే వర్షం కురిసింది. ఏప్రిల్ మూడో వారం నుంచే ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరిగాయి. ఉష్ణోగ్రతలు 41 డిగ్రీలకు చేరుకోవడంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. ఈ పరిస్థితుల్లో సుమారు గంటన్నర పాటు కురవడంతో కాస్త ఉపశమనం పొందారు.

ఇబ్బంది పడిన రైతులు

భారీ వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. రైతులు కాస్త ఇబ్బందులు పడ్డారు. మండలంలో ఇప్పటికే 99 శాతం మేర వరి కోతలు పూర్తయ్యాయి. ధాన్యం ఆరబోత పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. ఈ సమయంలో వర్షం కురవడంతో ధాన్యపు రాశులను కాపాడుకునేందుకు రైతులు తాపత్రయపడ్డారు. ఆరబెట్టిన ధాన్యాన్ని కాపాడుకునే అవకాశం లేని వారు అలాగే వదిలేయడంతో వర్షానికి తడిసిపోయింది. ఈదురుగాలులకు చెట్లు నేలకూలడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పలు చోట్ల విద్యుత్ స్తంభాలపై చెట్లు విరిగి పడడంతో విద్యుత్ సిబ్బంది ట్రీకటింగ్ చేసి, విద్యుత్ సరఫరా పునరుద్ధరించే పనిలో పడ్డారు. మధ్యాహ్నం 1.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల సమయానికి కూడా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కాలేదు. చెల్లూరు విద్యుత్ సబ్‌స్టేషన్ వెనుక భాగంలో ఐదు, మాచవరం జగనన్న కాలనీ వద్ద రెండు, పసలపూడిలో ఒకటి విద్యుత్ స్తంభం నేలకొరిగాయి. సాధ్యమైనంత త్వరితగతిన విద్యుత్‌ను పునరుద్ధరించనున్నట్టు ఈపీడీసీఎల్ రాయవరం మండల ఏఈ వాసంశెట్టి ఈశ్వరరావు తెలిపారు.

ఈదురుగాలులతో భారీ వర్షం

రామచంద్రపురం: ఉక్కబోతతో అల్లాడుతున్న ప్రజలకు ఈదురుగాలలతో కురిసిన భారీ వర్షంతో ఊరట లభించింది. మంగళవారం మధ్యాహ్నం మేఘావృతమై ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈదురు గాలులకు వీఎస్ఎం కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెలిసిటీ కేంద్రం వద్ద టెంట్లు కూలిపోయాయి. కాగా నియోజకవర్గంలోని మండల గ్రామాల్లో ఇప్పటివరకు దాదాపు 70శాతం వరి మాసూళ్లు జరిగాయి. చాలా వరకు రోడ్లపై ధాన్యపు రాసులు ఉన్నాయి. వాటిని పోగు చేసుకునేందుకు రైతులు ఉరుకులు పరుగులు తీశారు.

అకాల వర్షం అపార నష్టం

కాజులూరు: మండలంలో ఈదురు గాలులతోకూడిన భారీ వర్షం కురిసింది. సుమారు గంటసేపు కురిసిన వర్షానికి రోడ్డు వర్షపు నీటితో నిండిపోయాయన్నారు. ఈదురు గాలులతో వర్షం కురవడంతో రోడ్డలన్నీ వర్షపు నీటితో నిండిపోయాయి. పలు చోట్ల చెట్లు విరిగి పడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పంటను రక్షించుకునేందుకు రైతులు నానా తంటాలు పడ్డారు. మామిడి కాయలు రాలిపడ్డాయి. ట్రాన్స్‌కో సిబ్బంది విద్యుత్ స్తంభాలను, వైర్లను సరి చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

రామచంద్రపురం మండలంలో..

రామచంద్రపురం రూరల్: రామచంద్రపురంలో మంగళవారం ఈదురుగాలులుతో కూడిన వర్షం కురవడంతో బీభత్సం సృష్టించింది. స్థానికంగా ఉండే చెట్లు నేలకొరిగాయి. విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ఈదురు గాలులు కారణంగా రహదారి పక్కన చెట్టు నేలకొరగడంతో చెట్టు కింద పార్కు చేసిన కారు చెట్టుతోపాటు పైకి లేచింది. వర్షంతో ఉదయం నుంచి వాతావరణం చల్లబడింది. రైతులు ధాన్యాన్ని బరకాలతో కప్పి వర్షం నుంచి కాపాడుకునే ప్రయత్నం చేశారు.

వర్షంతో ఉపశమనం

కపిలేశ్వరపురం: మండలంలోని పలు గ్రామాల్లో అకాల వర్షం ఎండవేడితో అల్లాడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం కలిగించింది. వర్షానికి కాలేరులోని ఆర్అండ్‌బీ రహదారిపై చెట్లు విరిగిపడ్డాయి. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. పంచాయతీ సిబ్బంది స్పందించి చెట్ల కొమ్మలను తొలగించారు. ఇదిలా ఉండగా అంగర, పడమర ఖండ్రిక, నల్లూరు, వెదురుమూడి, వల్లూరు తదితర గ్రామాల్లో కుండపోతగా వర్షం కురిసింది.

చేనేత పరిశ్రమలను నిర్వీర్యం చేసిన చంద్రబాబు



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు



ఆత్మీయ సదస్సుకు హాజరైన చేనేత కార్మికులు

- లోకేష్ బినామీని ఆప్కో ఛైర్మన్‌గా ఎంపిక చేశారు
- రూ.200 కోట్లు క్లైంకర్యం
- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

మండపేట: రాష్ట్రంలో చేనేత పరిశ్రమను మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నిర్వీర్యం చేశారని శాసనమండలి సభ్యులు మండపేట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఏడిద రోడ్ విజయ ఫంక్షన్ హాల్‌లో జరిగిన చేనేత కార్మికుల ఆత్మీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు తన పదవీకాలంలో అనగా 2014–2019లో కడపకు చెందిన ఒక వ్యక్తిని అనగా లోకేష్ బినామీని ఆప్కో చైర్మన్‌గా నియమించారని, అప్పటి నుంచి చేనేత పరిశ్రమకు గడ్డుకాలం దాపురించిందన్నారు. సదరు చైర్మన్ రూ.200 కోట్లు చేనేత నిధులను దిగమింగారని, ఫలితంగా రాష్ట్రంలో చేనేత వ్యవస్థ నిర్వీర్యం అయిపోయిందని అన్నారు. జగన్ సీఎం అయిన తర్వాత ఈ పరిశ్రమ ఇప్పుడిప్పుడే కోలుకుంటుందని అన్నారు. నేతన్న నేస్తం పథకం ద్వారా ఏడాదికి రూ.24 వేల అందించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించి ఉన్న చేనేత పరిశ్రమలు తిరిగి పరిపుష్టత చేకూర్చడానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రానున్న కాలంలో కృషి చేస్తుందన్నారు. గత 15 ఏళ్లుగా నేత కార్మికులకు ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు చేసిందేమీ లేదన్నారు. అదేవిధంగా వచ్చే ఏడాది ఏడిదలో చేనేత కార్మికుల కళ్యాణ మండపానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. నేత కార్మికులను తాను ఆదుకుంటానని వారికి ఏ కష్టం వచ్చినా తాను చూసుకుంటానని తోట త్రిమూర్తులు వారికి భరోసా ఇచ్చారు. వాసా శ్రీనివాస్ అధ్యక్షత వహించిన ఈ సభలో జిల్లా రైస్ మిల్లర్స్ సంఘం అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం కార్యదర్శి రెడ్డి రాజబాబు, కపిలేశ్వరపురం జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాళ్లకూరి నాగబాబు, రాష్ట్ర చేనేత సంఘం కార్యదర్శి బేతా వెంకటేశ్వరరావు, అంగర్ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, నియోజవర్గ చేనేత సంఘం కన్వీనర్ సలా సత్య సుబ్రహ్మణ్యం, కాసిన వెంకటేశ్వరరావు, బల్ల వెంకన్నబాబు, జిల్లా చేనేత సంఘం ఉపాధ్యక్షులు అతికల శంభులింగం, పిఠాపురం సత్యనారాయణ, గోరు అన్నవరం, మొండి భవానీ మురళి, ఎంపీటీసీ రుద్రాక్షల వీర గౌరీ కుమారి అధిక సంఖ్యలో నేతన్నలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే పేదల అభ్యున్నతి

- యువనేతలు పృథ్వీరాజ్, చోడే సత్యకృష్ణ, చోడే శ్రీకృష్ణ
- 9వ వార్డులో ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న పృథ్వీరాజ్, చోడే సత్యకృష్ణ, చోడే శ్రీకృష్ణ తదితరులు

మండపేట: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని గెలిపిస్తే పేదల జీవితాల్లో కాంతులు నిండుతాయని, అదే ఓటు టీడీపీకి ఓటు వేస్తే వారి బతుకులు అంధకారమే మిగులుతుందని వైఎస్సార్‌సీపీ యువనేతలు పృథ్వీరాజ్, జిల్లా డాక్టర్స్ విభాగం అధ్యక్షుడు చోడే సత్యకృష్ణ, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి చోడే శ్రీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం 9వ వార్డు కన్వీనర్లు గురజాపు శ్రీనివాస్, అవిడి సత్తిబాబుల ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల సమస్యల్ని పరిష్కరిస్తున్న ప్రజాబంధు తోట త్రిమూర్తులును గెలిపించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఏనాడైనా నిరుపేదల సమస్యలను పరిష్కరించారా? అని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పెంకే గంగాధర్, దుగ్గిరాల రాంబాబు, సాధనాల శివ భగవాన్, నిడదవోలు సాయి, గంటి చిన్న, బిళ్ళకుర్తి అంజి, వేమగిరి శేఖర్, వేల్పూరి చంద్రశేఖర్, కనపర్తి సత్యనారాయణ, టేకి శివయ్య, గంటి పండు తదితరులు పాల్గొన్నారు.

మోటారు సైకిల్ మెకానిక్‌ల సమస్యలు పరిష్కరిస్తా..

తోట పృథ్వీరాజ్



సమావేశంలో మాట్లాడుతున్న తోట పృథ్వీరాజ్

మండపేట: పట్టణంలోని మోటారుసైకిల్ మెకానిక్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ యువనేత తోట పృథ్వీరాజ్ పేర్కొన్నారు. అన్ని విధాలా అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రికి మోటారు సైకిల్ మెకానిక్‌లందరూ మద్దతు తెలపాలని కోరారు. మండపేట సూర్య గ్రాండ్ హోటల్‌లో మంగళవారం టౌన్ మోటార్ సైకిల్ మెకానిక్ యూనియన్ సమావేశం అధ్యక్షుడు అవంతి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పృథ్వీరాజ్ హాజరయ్యారు. చోడే శ్రీ కృష్ణ, తిప్పా ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమకు యూనియన్ కార్యకలాపాలు నిర్వహణకు కమ్యూనిటీ హాల్‌కు స్థలం మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. పృథ్వీ మాట్లాడుతూ తన తండ్రి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సహకారంతో అవసరమైన స్థలం సేకరించి యూనియన్ భవనం నిర్మించి ఇచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి.జగదీష్ చంద్ర, టి.వెంకటేశ్వరరావు, ఎ.మణి, వి.శ్రీను, టీవీఎస్ బాబూరావు, వి.శివ, కత్తుల హరీష్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజుకు నివాళి



అల్లూరి సీతారామరాజుకు నివాళులర్పిస్తున్న నాయకులు

మండపేట: ద్వారపూడి అల్లూరి సీతారామరాజు సెంటర్ వద్ద మంగళవారం అల్లూరి సీతారామరాజు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి విగ్రహానికి కసిరెడ్డి సోమరాజు, గోనిశెట్టి నాగేశ్వరరావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఐఎఫ్‌టీ యూ జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం అగ్గి పిడుగుగా పేరుపొందిన సీతారామరాజు స్ఫూర్తిని నేటి యువత అందిపుచ్చుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే అల్లూరి కీ భారతరత్న బిరుదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గునపల్లి శ్రీను, ఏ రమణ, అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

ద్రాక్షారామలో అల్లూరి వర్ధంతి

రామచంద్రపురం రూరల్: స్థానిక ద్రాక్షారామ శ్రీనివాస శైల ఐటీఐ కళాశాలలో మంగళవారం తెలుగుజాతి విప్లవవీరుడు, మన్యం ఆరాధ్య నేత అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలును నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్స్ వై.శ్రీనివాస్, సి.హెచ్.సత్యనారాయణ, పీవైఎల్ నాయకులు భీమశంకర్, పీ.డీ.ఎస్.యూ నాయకులు బి.సిద్ధూ, చింతా రాజారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిన్న వయస్సులోనే దేశ విముక్తి కోసం, ఆదివాసీల హక్కుల కోసం సాయుధ పోరాటమే లక్ష్యంగా అల్లూరి పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు నాయకులు కె. సాయి కృష్ణ, కె.కామేశ్వరరావు, కె.విష్ణు వర్ధన్, అనిల్ కుమార్, అభిషేక్ తదితరుల పాల్గొన్నారు.



అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

సేవ చేసే అవకాశం కల్పించండి

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు
- మండపేటలో ఎలక్ట్రికల్, పంబ్లింగ్, వర్కర్స్ యూనియన్ ఆత్మీయ సదస్సు



ఆత్మీయసదస్సులో మాట్లాడుతున్న తోట త్రిమూర్తులు

మండపేట: మీరు నాకు ఓటెయ్యండి, నా జీవిత కాలం సేవ చేసే అవకాశం కల్పించండని మండపేట అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జొన్నల శేషాయమ్మ అబ్బులు కాపు కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మండపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఎలక్ట్రికల్, పంబ్లింగ్, వర్కర్స్ యూనియన్ ఆత్మీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ పంబ్లింగ్ కార్మికుల సమస్యలన్నింటిని తాను పరిష్కరిస్తానన్నారు. సమావేశానికి సంఘం అధ్యక్షుడు శెట్టి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తోట త్రిమూర్తులు మాట్లాడుతూ గత 15ఏళ్లుగా ఎమ్మెల్యేగా వేగుళ్ల జోగేశ్వరరావు ఆయన నైజాన్ని, విధానాలను, బడుగు బలహీన వర్గాలపై ఆయనకు ఉన్న వైఖరి మీరంతా గమనించారన్నారు. గత నాలుగేళ్లుగా తాను నియోజకవర్గంలో చేసిన సేవలను చూసి ఓటును వేయాలని కోరారు. మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ సమావేశానికి మూడు గంటల సేపు కురిసిన భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నియోజకవర్గంలో మూడు మండలాల నుంచి ఎలక్ట్రిక్ వర్కర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. తోట త్రిమూర్తులు కోసం నాలుగు గంటల సేపు వేచి చూడడం గమనార్హం. ఈ సమావేశంలో మండపేట సొసైటీ ఉపాధ్యక్షుడు కొప్పిరెడ్డి కృష్ణ, సత్తింశెట్టి ధనరాజ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

వందశాతం హోం ఓటింగ్



అధికారుల సమక్షంలో హక్కును వినియోగించుకుంటున్న వృద్ధురాలు



టేకిలో ఇంటి వద్ద ఓటు వేసిన తర్వాత సిరా చుక్కను చూపుతున్న వృద్ధుడు

రామచంద్రపురం: నియోజకవర్గంలో మంగళవారం నిర్వహించిన హోం ఓటింగ్ వందశాతం అయినట్టు ఆర్వో ఎస్ సుధాసాగర్ విలేకరులకు తెలిపారు. నియోజకవర్గంలోని మూడు మండలాలు అర్బన్‌లలో మొత్తం 62 మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఏడు రూట్లలో ఓటరు ఇంటి వద్దకే ఎన్నికల సిబ్బంది వెళ్లి హోం ఓటింగ్‌ను నిర్వహించారు. 4వ రూట్‌లో ఒక ఓటరు మృతి చెందడంతో మొత్తం 7 రూట్లలో 61 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ జరిగిన ఈ హోం ఓటింగ్‌లో దరఖాస్తు చేసుకున్న 61 మంది ఇంటి వద్దనే ఓటు వేసినట్లు తెలిపారు.

ముందే ఓటేశారు

రాయవరం: పోలింగ్ తేదీకి ముందే ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు ఓటేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు పోస్టల్ ఓటును, 85 ఏళ్ల దాటిన వృద్ధులకు, 40శాతం పైబడి వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించింది. తొలి రోజు మంగళవారం రాయవరం మండలంలో 76 మంది వయోవృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించకున్నారు. దివ్యాంగులు, వయోవృద్ధులు ఉన్న చోటుకే పోలింగ్ సిబ్బంది బృందాలుగా వారి ఇళ్లకు వెళ్లి ఓటు వేయించారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్‌వీ కృష్ణారావు హోమ్ ఓటింగ్ సరళిని పరిశీలించారు.

గ్రామాల్లో హోమ్ ఓటింగ్

కపిలేశ్వరపురం: వృద్ధులు, దివ్యాంగులకు ఎన్నికల సంఘం కల్పించిన హోం ఓటింగ్ ప్రక్రియను గ్రామాల్లో అర్హులు వినియోగించుకుంటున్నారు. నియోజకవర్గంలో 230 మందికి హోమ్ ఓటింగ్‌కు అవకాశం కల్పించారు. కపిలేశ్వరపురం మండలంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్ రాజరాజేశ్వరి పర్యవేక్షణలో సెక్టార్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో హోమ్ ఓటింగ్ జరిగింది. మండలంలో 58 మందికి హోమ్ ఓటింగ్ సదుపాయం కల్పించగా మంగళవారం నాటికి 57 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సెక్టార్ ఆఫీసర్లు కె.తాతారావు, కేవీఎస్ రమేష్‌కుమార్, డీవీ రాఘవులు, అసిస్టెంట్ సెక్టార్ ఆఫీసర్లు, సూక్ష్మ పరిశీలకులు పాల్గొన్నారు.

టీడీపీ హామీలపై ఆటో డ్రైవర్ల నిరసన



మండపేటలో ఆటోలతో నిరసన ర్యాలీ తెలుపుతున్న ఆటో ఓనర్లు, డ్రైవర్లు

మండపేట: ఎన్నికల వేళ టీడీపీ ప్రవేశపెట్టిన మహిళల ఉచిత బస్ సర్వీసు హామీను నిలిపివేయాలని మండపేట అసెంబ్లీ నియోజకవర్గ ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం మండపేటలో ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి వైఎస్సార్ సీపీ నాయకుడు నేమాని రాజశేఖర్ నాయకత్వం వహించారు. మారేడుబాక నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మండపేటకు సంబంధించిన ఐదు యూనియన్లు ఈ ర్యాలీలో పాల్గొన్నాయి. ఆర్ఆర్ఆర్ ఆటో యూనియన్ నుంచి తాడాల వీరప్రసాద్ గణేష్, ఆటో యూనియన్ నుంచి బొత్సా ప్రసాద్, ఐక్య కార్యాచరణ యూనియన్ నుంచి ముమ్మిడివరపు ఆదినారాయణ, కరుణామయ ఆటో యూనియన్ నుంచి సన్నాల ధనరాజ్, ఐక్యత ఆటో యూనియన్ నుంచి హరిబాబుతోపాటు మండపేట నియోజకవర్గ డ్రైవర్లు, ఇప్పనపాడు, మేడపాడు, ద్వారపూడి, కేశవరం, మాచవరం, రాయవరం, పోలమ్మగట్టు, పసలపూడి, చెల్లూరు, అంగర, కపిలేశ్వరపురం ప్రాంతాల నుంచి సుమరుగా 750 మంది ఆటో డ్రైవర్లు ర్యాలీలో పాల్గొన్నారు.